# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 11 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత




# బతుకు నీడకై భరోసానివ్వండి

### కూలిన ఇంట్లో జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబం

**ప్రజాపక్షం/చిగురుమామిడిః** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అవదూత తిరుపతిలావణ్య దంపతులు నిలువ నీడ లేక తల్లడిల్లుతున్నారు. తాము ఉంటున్న ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ఆరుబయటే జీవనం కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు శరణ్య(2వ), తేజ(3వ) తరగతి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. తిరుపతి, లావణ్య దినసరి కూలీలుగా పనిచేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంటున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరిది రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి, కూలిపోయిన ఇంట్లో కరెంటు లేదు. పక్కవారింటి నుంచి ఒక్క బుగ్గ కరెంటు కనెక్షన్ తీసుకున్నారు. రాత్రిపూట విష కీటకాలు, పాములు, తేలు వస్తున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎలా అని భయపడుతున్నామని తెలిపారు. కూలిన ఇంట్లో పాముల పుట్ట ఉంది. పాములు ఎప్పుడు వస్తాయో అని ఆందోళన చెందుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కూలిపోయినందుకు రెవెన్యూ శాఖ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాత్కాలికంగా చిన్న షెడ్డు నిర్మించడానికి ఆర్థిక సాయం అందించాలని వేడుకుంటున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన
# బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం/కరీంనగర్ః** పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. జిల్లా కాంగ్రెస్ నేత మాచర్ల ప్రసాద్ ఆద్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో వారి కార్యాలయంలో బుధవారం నగరానికి చెందిన బిఆర్ఎస్ నేతలు మాజీ కార్పోరేటర్ జక్కని ఉమాపతి, పాల్తెపు కిషన్, పోకల లక్ష్మీ నారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమై, కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే ప్రజలు మెచ్చిన సుపరిపాలన సాధ్యమవుతుందనే సంపూర్ణ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని నేతలు తెలిపారు.



## ఇసుక రీచ్‌లు
# బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదు



### 5వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం గట్టపల్లి ఇసుక రీచ్ టెండర్ బంద్ అయ్యేవరకు పోరాటం ఆగదని గట్టేపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు , అఖిలపక్ష సభ్యులు, ,రైతులు అన్నారు. రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ఐదవ రోజుకు చేరగా దీక్షలకు మద్దతుగా సుల్తానాబాద్ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం సంఘం మాజీ  జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడు లు దీక్షలకు మద్దతుగా సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షలో  కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గట్టపల్లి ఇసుక రీచ్ వలన మానేరు పరివాహక ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిందని, రైతులకు సాగు నీరు అందక పంట పొలాలు సైతం ఎండిపోయాయని, ముఖ్యంగా ప్రజలకు తాగునీటి కష్టాలు ఏర్పడి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఎస్ ఎండి, మైనింగ్ శాఖ నిర్లక్ష్య వైఖరి వలన రీ టెండర్ వచ్చాయని ఇక్కడి వాగు పరిస్థితులు అనుకూలంగా అధికారులు రిపోర్ట్ ఇవ్వడంతో రి టైండర్ వచ్చాయని, అధికారులు తప్పుడు నివేదిక అందించారని ఆవేదన వ్యక్తం చేశారు .ఇసుక రీచ్ బంద్ అయ్యేవరకు దీక్షలు కొనసాగుతాయని , అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆమరణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ శీలం శంకర్, మాజీ సర్పంచులు నల్లవెల్లి రాజమౌళి, కోడి కనకయ్య, గుర్రం శ్రీనివాస్, రైతులు, అఖిలపక్ష సభ్యులు పాల్గొన్నారు.

# కలసి మెలసి పని చేద్దాం.. విజయం సాధిద్దాం..



**ప్రజాపక్షం /పెంచికల్ పేట్ :** బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే గుండెకాయ అని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మెలసి పనిచేసి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించుకోవాలని ఉమ్మడి జిల్లా ఎంఎల్‌సి దండ విట్టల్ అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కష్టపడి పనిచేయబట్టే నాయకులుగా పదవులు అనుభవించామని, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయిన ప్రజల్లో మార్పు మొదలుకావాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అనంతరం పలువురు నాయకులకు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అంతకుముందు మండలంలోని మొట్లగూడ గ్రామంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వీరాభిమాని కామెర మొండి ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని ఎంఎల్‌సి ప్రారంభించారు. అనంతరం కొండపల్లి గ్రామంలో ఇటీవల ఏనుగు దాడిలో మృతి చెందిన కారు పోశం కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నగునూరి శ్రీనివాస్, బిట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుధాకర్, శంకర్ గౌడ్, రాచకొండ కృష్ణ, కార్యకర్తలు బండి మహేష్, తిరుపతి, చిన్నయ్య, శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దే ఓటు వేసే సౌకర్యం



**ప్రజాపక్షం/కరీంనగర్:** రాబోయే ఎన్నికల్లో 85 సంవత్సరాలు పైబడిన వారితో పాటు వృద్దులకు ఇంటి వద్దే ఓటు వేసే సౌకర్యం కల్పించుటకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మహేశ్వర్ కోరారు. బుధవారం కరీంనగర్‌లోని వారి కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఓటర్ల జాబితాపై వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. వృద్దులు ఇంటి వద్దే ఓటు వేసేందుకు సహకరిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ నుంచి సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ తరపున సిరాజ్, మడుపు మోహనచారి, బిజెపి తరపున బండ రమణారెడ్డి, సిపిఐఎం తరపున వాసుదేవరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్, కరీంనగర్ అర్బన్ తహసీల్దార్ రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనారిటీ ఇంచార్జిగా ఇనాయత్ అలీ నియామకం



**ప్రజాపక్షం /సిర్పూర్ టి :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటి అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గం మైనారిటి విభాగంలో పార్లమెంట్ ఎన్నికల పర్యవేక్షకునిగా (మైనార్టీ ఇన్చార్జిగా) సయ్యద్ ఇనాయత్ అలీని నియమించడం జరిగింది. ఈ మేరకు బుధవారం టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ షకీల్ సయ్యద్ ఇనాయత్ అలీ కి శుభాకాంక్షలు తెలుపుతూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇనాయత్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ మహమ్మద్ ఇఫ్ఫాత్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

## పఠనాసక్తిని పెంచేందుకు 'రూం టు రీడ్'



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** విద్యార్థుల్లో పఠనాసక్తి ని పెంచేందుకు రూం టు రీడ్ కార్యక్రమం ఉపయోగపడుతుందని విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు కె .లక్ష్మీ నారాయణ అన్నారు. బుధవారం కాగజ్ నగర్ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల చింతగూడలో రూమ్ టు రీడ్ ఇంచార్జ్ పద్మశ్రీ రూమ్ టు రీడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రూమ్ టూ రీడ్ వారి సౌజన్యంతో రకరకాల కథల పుస్తకాలు తెలుగు, ఆంగ్ల భాషలో అందించడం వల్ల విద్యార్థులకు భాష అవగాహనతో పాటు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుందని, ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. విద్యార్థులకు సృజనాత్మకత తో కూడిన కథలను, ఆలోచింపచేసే కథలను చదవడం ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు ప్రియాంక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ముస్తాబు అవుతున్న ఈద్గాలు



**ప్రజాపక్షం /సిర్పూర్‌టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని ఈద్గాలను రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్తాబు చేయడం జరిగింది. ఈద్గాల వద్ద గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో అక్కడున్న పిచ్చిమొక్కలను, తుమ్మ చెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. ముస్లింకు పవిత్ర పండగైన రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందని ఎంపిఒ కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫాత్ హుస్సేన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సమస్యల పరిష్కారానికి పోరాటం



**ప్రజాపక్షం/కాసిపేట :** ఆదివాసీల సమస్యలను అధికారులు, ప్రభుత్వం తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరిద్రం హన్మంతు డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో బుధవారం కాసిపేట తహసీల్దార్‌కు పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన భూముల అన్యాక్రాంతం, రెండు అంతస్థుల భవన నిర్మాణాలు, విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ధృవీకరణ పత్రాల ఆలస్యం లాంటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేడ్మా కిషన్, ఆత్రం జంగు, సంద్ర భూమయ్య, ఆత్రం మహేష్, ఆత్రం అచ్యుతరావు, ఆత్రం మన్కు, జుగున్నాక యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి, కార్యదర్శి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి వినయ్‌సాయి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమణారెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా తాగునీటి సమస్యపై చర్చించారు. ప్రధానంగా నీటి సమస్య ఉన్న గ్రామంలోని 10వ వార్డు లాలయపల్లి, 9వ వార్డు రాములపల్లి రెండు వార్డుల్లో గ్రామ పంచాయతీ నిధులతో బోర్లు వేయడానికి తీర్మాణించారు.ఈ సంధర్భంగా ప్రజలు కార్యదర్శి, ప్రత్యేక అధికారికి దన్యవాదాలు తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## చింతగూడలో 'ఏమిచ్చినా తీరదుగా నీ రుణం' పాట చిత్రీకరణ



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** కాగజ్ నగర్ మండలంలోని చింత గూడ గ్రామంలో బుధవారం ఏమిచ్చినా తీరదుగా నీ రుణం అనే పాటను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి చిత్రికరించారు. ఈ సందర్భంగా దర్శకుడు మిరాకిల్ మధు మాట్లాడుతూ ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ పాటను ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు షూటింగ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పాటను కాగజ్ నగర్‌కు చెందిన చిప్పకుర్తి దేవదాస్ రచించగా ఇందులో ముఖ్యపాత్రను ఈర్ల సునీల్ పోషించగా దీన దర్శకత్వం మిరాకిల్ మధు వహించగా పాటకు కెమెరామెన్‌గా వెంకీ, పాటలో డాన్సర్లుగా సతీష్, పోచం నటించారు. పాట చిత్రికరణకు సహకరించినచింతగూడ గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధిహామీ పనులు పరిశీలించిన ఎంపిడిఒ



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టాలని ఎంపిడిఒ పెద్దపుడి ఆల్బర్ట్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చేడ్వాయి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కూలీలు ఉదయం పూట వచ్చి తమ కూలీ పనిని పూర్తిచేసుకుని ఎండ కాకముందే వెళ్లాలని సూచించారు. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మాస్టర్ వెరిఫికేషన్, ఏ పనులు చేపట్టాలి వాటికి సంబంధించిన ఎస్టిమేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని కింది స్థాయి అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపాధి హామీ పథకం పై అవగాహన కల్పించి ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ గంగాసింగ్, పంచాయతీ కార్యదర్శి రాధా, ఫీల్డ్ అసిస్టెంట్ మాధవ్, కూలీలు పాల్గొన్నారు.

## పుట్టల మల్లన్నను దర్శించుకున్న కుమార్



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి పుట్టల మల్లన్న, జాతర మహోత్సవంలో భాగంగా చందుర్తి జెడ్పిటిసి నాగం కుమార్ కాంగ్రెస్ నాయకులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కోనరావుపేట అధ్యక్షుడు బొర్ర రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు అనిల్ యాదవ్, భూమేష్‌పాల్గొన్నారు.

## చిన్నారులకు చిరు సాయం



**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మండలంలోని న్యాలోలం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ఇద్దరు చిన్నారులు వారు రోజు వారిగా కూడబెట్టిన డబ్బులను ఇద్దరు వికలాంగులకు దుస్తులు బియ్యము కొంత రేషన్ సరుకులు అందజేశారు.వారు పుట్టుకతోనే వికలాంగులు కావడంతో పింఛన్ కూడా ఇప్పటికీ రావడంలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఇప్పటికైనా పై అధికారులు స్పందించి చిన్నారులను ఆదుకోవాలని కోరారు.వీరికి సహాయం చేసిన చిన్నారులను గ్రామస్తులు అభినందించారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఈ ఏడు ప్రజలు కోపతాపాలకు వెళ్లకుండా సుభిక్షంగా ఉండాలని ఉగాది పండుగను జరుపుకుంటున్నామని ఎల్లారెడ్డిపేట మండల మార్కండేయ, శ్రీవేణుగోపాలస్వామి పలు ఆలయాలలో అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయాలలో మండల వర్తక వ్యాపారులు మండల ప్రజలు విన్నారు. వెంకటాపూర్ గ్రామంలో ఓమౌజయ ఆశ్రమంలో పంచాంగ శ్రవణం వినిపించారు. సుదర్శన చండియాగం వేదపండితులు నడుమ కొనసాగించారు. తెలుగు ప్రజానీకం క్రోధినామ సంవత్సరంలో అడుగుపెట్టనున్నారని పేర్కొన్నారు.కలియుగంలో సంవత్సరం క్రోధినామ సంవత్సరం అంటే క్రోధంను కలిగించేది అర్థమన్నారు. ఈ పంచాంగంలో ప్రజలు కొద్దిపాటి ఆవేశంతో, కోపంతో వ్యవహరిస్తారని పండితులు అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య కోపతాపాలు భిన్నాభిప్రాయాలు వచ్చినప్పుడు సంయమనంతో ఉండాలని సహనం కలిగి ఉంటే విజయం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు నవీన్‌చారి, రాచర్ల కృష్ణమూర్తి అధ్వర్యంలో పంచాంగం ప్రజలనుద్దేశించి నూతన సంవత్సరంలో జరిగే పరిణామాలపై మాట్లాడారు. తీర్థ ప్రసాదాలు అందించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆగయ్య, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్‌రెడ్డి, బండారిబాల్‌రెడ్డి, ఒగ్గు బాలరాజు, మేగినర్సయ్య, నర్సయ్య, గోదాగోష్టి మహిళ బృందం ఉన్నారు.



## ఆలయ నిర్మాణానికి లారీలోడ్ సిమెంట్ హామీ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి కొండగట్టు బృందావన్ రిసార్ట్ మర్రిపల్లి మాదవి కొండల్ రావ్ దంపతులు లారీలోడ్ సిమెంట్ హామి ఇచ్చారు.ఆ దంపతులకు ఆలయకమిటీ అర్చకులు నవీన్ శర్మ,చైర్మెన్ గడ్డం జితెందర్,గంటవెంకటేష్ గౌడ్,వంగగిరిధర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడ్డి,కొండల్‌రావ్‌ను అభినంధించారు.



## ముస్తాబైన ఈద్గాలు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన ముస్లింలు బుధవారం సాయంత్రం దీక్షలు విరమించి గురువారం రంజాన్ పండుగను జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. ఈద్‌ఉల్‌ఫితర్ జరుపుకోవడానికి జిల్లాలోని ఈద్గాలనుముస్తాబు చేశారు. ముస్లింలు రంజాన్ వేడుకలు జరుపుకోవడానికి మసీదుల వద్ద మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రంజాన్ దీక్షలు పాటించిన ముస్లింలు పవిత్ర మాసం అనంతరం షవ్వాల్ నెల మొదటి రోజు జరుపుకునే పండుగే ఈద్‌ఉల్‌ఫితర్ అంటారు. అంతా ఒకే భావన, ప్రేమాభిమానాలను చాటడానికి ఈ పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.



## కార్మికులకు 2 నెలల ఏరియర్స్ విడుదల పట్ల హర్షం

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలో పనిచేసే ఉద్యోగ కార్మికులకు నాలుగు నెలలకు గాను 2 నెలల ఏరియర్స్‌ను వారి ఖాతాలో జమ చేయడం పట్ల తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కార్మికులకు సంబంధించిన ఏరియర్స్ విషయమై సిఐటియు ఆధ్వర్యంలో అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినా బడ్జెట్ లేదని వాయిదా వేసుకుంటూ దాటవేశారన్నారు. రావాల్సిన ఏరియర్స్ ప్రస్తావన తీసుకురావాలని దళిత కార్పోరేటర్లను కోరగా కౌన్సిల్‌లో ఈ అంశాన్ని మాట్లాడారని, తద్వారా 2 నెలల ఏరియర్స్ కార్మికుల ఖాతాల్లో జమ చేసిన మేయర్, కమిషనర్, దళిత కార్పోరేటర్లకు ధన్యవాదాలు తెలియజేశారు. మిగిలిన 2 నెలల ఏరియర్స్ వచ్చే నెలలో జమ చేసి స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గురువారం నుంచి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు ఉదయం 5 నుంచి 12 గంటల వరకు డ్యూటీలను నిర్ణయించడం పట్ల అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అగ్రికల్చర్ మినిస్టీరియల్ స్టాఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/కరీంనగర్: తెలంగాణ అగ్రికల్చర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కమాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను టీఎన్జీవోస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్ధవంతంగా అమలు చేయడమే కాకుండా ప్రజలకు అవసరమైనటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. వ్యవసాయశాఖ ఉద్యోగులు గొంతులు తడి ఆరిపోతున్న సందర్భంలో ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మినిస్టీరియల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరికృష్ణను అభినందిస్తూ ప్రతి రోజు పర్యవేక్షించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ సర్దార్ హర్మీందర్‌సింగ్ క్లాస్ ఫోర్త్ అధ్యక్షుడు రామస్వామి, తంసా అధ్యక్షుడు హరికృష్ణ, కోశాధికారి శేక్ అంజద్, సభ్యులు కిరణ్, కళ్యాణ్, శేఖర్, రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు హెల్ప్‌లైన్ ప్రారంభం

ప్రజాపక్షం/కొత్తపల్లి: కలెక్టర్ ఆదేశాల మేరకు నీటి ఎద్దడి నివారణకు కొత్తపల్లి మున్సిపాలిటీ హెల్ప్‌లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ , సిడిఎం ఆదేశాల మేరకు హెల్ప్‌డెస్క్‌లను ప్రారంభించినట్లు కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అందులో భాగంగా పట్టణ పరిధిలో ఎక్కడ మంచినీటి సమస్య ఏర్పడినా హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్లు 967640727, 9989593973లకు ఫోన్ చేయాలని, మున్సిపల్ సిబ్బంది సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ సౌకర్యాన్ని కొత్తపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగపరుచుకోగోలరని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలలో మున్సిపల్ పర్మిషన్ లేకుండా అక్రమ లేఅవుట్స్, ఇంటి నిర్మాణం, అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టిఎస్ బిపాస్ ఆన్‌లైన్‌లో నిర్మాణం అనుమతి కొరకు ధరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలో పరిశీలన చేసి మున్సిపల్ కార్యాలయం నుంచి అనుమతి పొందవచ్చని సూచించారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణం చేపడితే ఎంతటివారైనా ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బంజరుపల్లెలో మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన

ప్రజాపక్షం/చిగురుమామిడి: సింజెంటా ఎన్‌కే 6802తో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టెర్రిటరి మేనేజర్ పోతావేణి సతీష్ తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని బంజేరుపల్లిలో తాడం వెంకటేష్ అనే యువ రైతు తన వ్యవసాయ భూమిలో వేసిన సింజెంటా ఎన్‌కె 6802 మొక్కజొన్న పంటలో క్షేత్ర ప్రదర్శనను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ రకం మొక్కజొన్న సమానమైన కంకులు, అధిక బరువైన గింజలతో అధిక దిగుబడి, ఎటువంటి తెగులు లేకుండా రోగనిరోధక శక్తిని కలిగి ఉంటుందన్నారు. అదేవిధంగా పురుగుతాకిడి లేకుండా ఎకరానికి 46 క్వింటాళ్లు అధిక దిగుబడి వస్తోందని తెలిపారు. వర్షాకాలం, యాసంగి కాలంలో వేసుకోవచ్చన్నారు. అగ్రనైజర్ గుండెల్లి రాజు, గంధం నారాయణ, గంధం రాములు, తాడం వెంకటేష్, గుండెకారి మాధవ్, పన్యాల శ్రీధర్ రెడ్డి, రాయిని చంద్రయ్య, గంధం చంద్రయ్య, మాదాసు లచ్చయ్య, గంధం సతీష్, గంధం శ్రీనివాస్, గంధం నారాయణ, గంధం అశోక్, పెసరి శ్రీనివాస్, గంధం ఓదెలు, సుందరగిరి, నవాబుపేట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



## వైభవంగా వీరభద్రేశ్వర స్వామి జాతర

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలంలోని సాతారం గ్రామంలో బోద గుట్టపై కొలువుదీరిన వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా జాతర ఉత్సవాలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ కరములచే అభిషేకాలు ప్రత్యేక హోమం బోనాల కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం జాతర ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఎంపిటిసి శ్రీనివాస్, విడిసి చైర్మన్ ప్రవీణ్, సభ్యులు రెడ్డి రమేష్, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.



## సుడా చైర్మన్‌ను వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ వాకర్స్ సన్మానం

ప్రజాపక్షం/కరీంనగర్: విద్యానగర్‌లోని వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో నరేందర్‌రెడ్డి వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఢిల్లీ, ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లారని సుడా చైర్మన్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అసోసియేషన్ కార్యవర్గం నరేందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి.సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొండ రవీందర్, ఎ.సత్తయ్య, కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున్, మహాలక్ష్మి , తిరుమల, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, భరత్, రజిత రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాజేందర్ ప్రసాద్ ఉన్నారు.



## చలి వేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/కుంటాల: మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మంగళవారం సమస్త జుట్టు పరివారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రారంభించారు. వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ జుట్టు అశోక్ మాట్లాడుతు వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా,గ్రామ ప్రజల సౌకర్యార్థం,ప్రయాణికుల కోసం బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు,ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పా గజ్జరాం, ఎస్సై రజినీకాంత్,ప్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జరాం,మాజీ సొసైటి చైర్మన్ జుట్టు లక్ష్మణ్, భుజంగం,గణపతి పాల్గొన్నారు.




## అలుపె ఎరుగని ధీరుడు అంబేద్కర్..పాట ఆవిష్కరణ..

ప్రజాపక్షం/ఖానాపూర్: భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మరించుకుంటూ ఖానాపూర్ మండలం సుర్జాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెన రాజకుమార్,రాసి,స్వరపరిచిన ''అలుపు ఎరుగని ధీరుడు అంబేద్కర్'' అనే పాటను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించి దేశానికి,రాష్ట్రానికి దిక్సూచిగా ఉండాలని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన పాట ఆవిష్కరణ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,వైస్ చైర్మన్ కావలి సంతోష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్,పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు తోట సత్యం, అంబేద్కర్ సంఘం నాయకులు రాసమల్ల అశోక్,మేసా సతీష్, తదితరులు ఉన్నారు.



## ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఈదిగాంలో ఉన్న ఈద్గా మైదానం(ప్రార్థన మందిరం)ను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,డీఎస్పీ గంగారెడ్డి, కమిషనర్ సి.వి.ఎన్ రాజు సందర్శించి, జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కావున ప్రార్థనకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, శానిటేషన్, మంచినీరు, టెంట్స్,ట్రాఫిక్, అన్ని రకాలుగా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నాం అన్నారు. కౌన్సిలర్లు ,విప్ వేణు,తారక,వాణి,రఘువీర్,అబ్దుల్ మతిన్, అన్వర్ పాషా, రాజు, శివ, పలువురు సంబంధిత అధికారులు, ఉన్నారు.



# పూలే, బిఆర్ అంబేద్కర్, జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల్లో జిల్లా,నియోజక వర్గ,మండల, పట్టణ, గ్రామాల్లో బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టి బీసీ, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన బహుజన మహనీయులు,మహాత్మా జ్యోతిరావు పూలే,ప్రపంచ మేధావి, భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, బోధి సత్వ పరమ పూజ్యా, డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ లు అని అన్నారు. ఆ మహనీయుల జయంతి వేడుకలను ఈ నెల 11న జ్యోతిరావుపూలే, 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ల జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జిల్లా,నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి అన్నారు. బుధవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో దళిత బహుజన ప్రజా సంఘాల సమావేశము జరిపారు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు కలిసి ఆయన మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం రాక ముందు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, అంటారానితనం, మూఢ నమ్మకాలు, అస్పృశ్యత, కులవ్యవస్థ, అణిచివేతలు, బాణిసత్వం, అవమానాలు,మూతికి ముంత, నడుముకు తాటాకు, చేతిలో గంట, కాళ్లకు చెప్పులు లేకుండా నడిచే పరిస్థితి, సరి అయిన బట్టలు లేకుండా జీవించే పరిస్థితి అధికంగా ఉండేదని తెలిపారు. వాటి నుండి విముక్తి చేయడమే కాకుండా ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు, మహాత్మ పూలే, ప్రపంచ మేధావి అంబేద్కర్ లు ఉన్నారని తెలిపారు.అందులో భాగంగా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో ఉదయం 10గంటలకు దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఈ నెల 14న బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఉదయం 10 గంటలకు దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు,మానవతావాదులు, సమయపాలన పాటించి సరి అయిన సమయానికి విచ్చేసి బహుజన మహనీయుల జయంతి వేడుకల కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు. అదేవిధంగా గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని వారి ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/సోన్:** మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో గల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జెడ్.పి.ఎస్.ఎస్ ఉన్నత పాఠశాల, శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యూ వెల్మల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి తెలిసి ఉండాలని సూచించారు.వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అంబేద్కర్ జయంతి రోజున బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాలం విద్యాసాగర్,శ్రీ సాయి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య,జూనియర్ లెక్చరర్ సాయికుమార్,బొండ భోజన్న,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,లింగారెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు రంజాన్ వేడుకలు



**ప్రజాపక్షం/ధర్మపురి:** మండలంలోని ఆరెపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఖీర్ పంపిణీ చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి నితిన్ కుమార్, ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, గుగ్గిల్ల సరోజ, దుంపేట చామంతి, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సర్వ మానవ సౌభ్రతృత్వానికి ప్రతీక



**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** పవిత్ర రంజాన్ పండగ సర్వ మానవ సౌభ్రతృత్వానికి ప్రతీక అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ అనుబంధ గ్రామమైన ఆరపేటలో మున్సిపల్ కో అప్షన్ సభ్యులు పన్నాల మాధవ రెడ్డి వెల్ది శ్రీకాంత్ శ్రీనివాస్‌గౌడ్‌లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో నియమనిష్టలతో రంజాన్ ఉపవాసాలు ఉంటారని ఆధ్యాత్మికంగా ఇది పవిత్రమైన కార్యక్రమమని అన్నారు. ముస్లింలతో కలిసి కృష్ణారావు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, ముఖిమ్, ఎన్ఎస్ యు ఐ నాయకులు విజయ్‌పటేల్ నాగభూషణం, ఇతర ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద అభాగ్యులకు దుస్తుల పంపిణీ



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు పుట్టిన రోజు సందర్భంగా 35 మంది నిరుపేదలకు దుస్తుల పంపిణీ చేయడం జరిగిందని అలాగే నిర్మల్ గాట్స్‌పైన కోతల కు ఆకలి తీర్చడం కోసం అరటి పండ్లు,వాటికి దాహం తీరడానికి మీకు సౌకర్యం కల్పించడం జరిగిందని రోడ్డు పక్కన ప్రయాణించే వాహనా దారులు వన్యప్రాణుల దాహం తీర్చడానికి నీటి తొట్టెలలో నీళ్లు పోయాలని సలహాలు చేయడం జరిగింది ఎందుకంటే వాటికి నోరు ఉండదు కాబట్టి మానవత్వంతో నీళ్లు అందించాలని సామాజిక సేవ చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కొటిక శ్రీనివాస్ జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

## మాదిగలకు టికెటివ్వని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతాం



**ప్రజాపక్షం/ధర్మపురి:** తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలుండగా ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకుండా రాజకీయంగా మాదిగలను అణచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిస్తామని ఎమ్మార్పిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంపి సీట్లు మాదిగలకు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం మండల అధ్యక్షుడు చెందోలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దూమాల గంగారాం, ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం అందిస్తామన్న మాట మరచి అణచివేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని వారు తెలిపారు. ఎమ్మార్పిఎస్ నాయకులు పారపెల్లి లక్ష్మణ్, బరిగెల ప్రసాద్, దూడ లక్ష్మణ్, మామిడిపెల్లి గణేష్, రాయిల్ల రవికుమార్, లింగన్న, భీమయ్య, రాజన్న, నర్సయ్య పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నిట్టు వేణు



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నిట్టు వేణు నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నిట్టు వేణు మాట్లాడుతూ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిరుపతి గౌడ్, కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు గుర్రం రమేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎంఎల్ఎకు ఆహ్వానం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో నేటి నుంచి జరిగే శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయ నిర్వాహకులు బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బైరి కృష్ణమూర్తి, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు మునిగాల రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలాపురి శ్రీకాంత్, వెల్మ రఘుపతి రెడ్డి, జంపాల ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రకృతితో స్నేహం...పక్షులతో సహవాసం



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్‌లోని విజ్ఞాన్ స్కూల్‌లో బుధవారం సామాజిక కార్యకర్త, పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రకృతితో స్నేహం పక్షులకు సహాయం కార్యక్రమం నిర్వహించారు. జక్కుల వెంకటేష్ మట్లాడుతూ భారతీయ జీవన విధానం ప్రకృతితో ముడిపడి ఉందని అన్నారు. ప్రకృతిలో పక్షుల పాత్ర ముఖ్యమైందని అన్నారు. పక్షుల వల్ల లాభాలు అవి అంతరించిపోవడానికి గల కారణాలు వాటిని కాపాడు కోవడానికి తీసుకోవలసిన చర్యలు మృత్తిక, జల, వాయు, శబ్దకాలుష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. వేసవిలో ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద పక్షులకు మూగజీవాల కోసం నీటి తొటితొట్లెలు,పక్షుల కోసం బర్డ్ ఫీడర్లు, పక్షి గూళ్ళు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 17న జరగబోయే శ్రీరామనవమి జాతర ఏర్పాట్లను హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్, ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్ భక్తులకు సౌకర్యాల కొరకు ఏర్పాట్లు పరిశీలించారు.

## కిరాణ సరకుల పంపిణీ

**ప్రజాపక్షం/బోథ్ :** రంజాన్ పండుగను పురస్కరించుకొని మీర్ ఈర్షద్ అలీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు కిరాణా సరకులు,సేమియా కిట్లను పంపిణీ చేశారు. పండుగలు జీవన విధానంలో భాగమని ప్రతి ఒక్కరు పండుగలను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.

## ఆర్యవైశ్య సంస్థాన్ ఆధ్వర్యంలో నిత్య అన్నసత్రం ఏర్పాటు




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో నూతన ఆర్యవైశ్య సత్రాన్ని సంఘ సభ్యుల అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్ సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి సేవా చేయాలనే సంకల్పంతో ఇల్లందకుంట శ్రీ సీతారాముల దేవస్థానానికి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల కోసం ఆర్యవైశ్య సత్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు ఎలుగూరి రమేష్, అధ్యక్షుడు కాసం నాగరాజు, చిదురాల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, దొడ్డ వెంకటేశ్వర్లు, సుదం సత్యం, కంభంపాటి శివ, శంకర్, శ్రీనివాస్,రాజు,శ్రీనివాస్, వెంకట సతీష్,వేణు, ప్రవీణ్, రవీందర్, ప్రభాకర్, సాంబమూర్తి, కేదారి, సునీల్, వెంకన్న, చందా శ్రీనివాస్, శివకుమార్, రాంబాబు, వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులున్నారు.

# నేడు రంజాన్ పండుగ



ప్రజాపక్షం/జమ్మికుంటః పద్నాలుగు వందల ఏళ్ల కిందట.. భయంకర రుగ్మతలతో జనం విలవిలలాడారు. ముదిరిన రోగాలకు తోడు హింస, దౌర్జన్యం, అన్యాయం, అక్రమాలు, మత్తుపానీయాలు, అశ్లీలం, అసభ్యత పెచ్చరిల్లాయి. అలాంటి పరిస్థితుల్లో రంజాన్ మాసంలోని ఓ శుభరాత్రి వేళ్ల అకస్మాత్తుగా ఆశాకిరణం మెరిసింది. పాపాంధకారాన్ని పారదోలే పవిత్ర ఖురాన్ భూజనులకు అందింది. మానవాళి జీవితాన్ని సంస్కరించి మానవత్వాన్ని పరిమళింపజేసింది. ఆధ్యాత్మిక నైతిక ఆర్థిక సామాజిక రుగ్మతలను నిర్మూలించి నీతి న్యాయస్థాపనకు, సమత, సౌభ్రాతృత్వంతో సమ సమాజ స్థాపనకు ఖురాన్ తోడ్పడిందని ముస్లిం మత పెద్దలు చెప్పారు. ఇస్లాం ధర్మంలో ఈమాన్(విశ్వాసం) నమాజ్, రోజా, జకాత్, హజ్ యాత్ర ముఖ్యమైనవి. వీటిపై శిక్షణ ఇవ్వడానికి రంజాన్ మాసం సరైన సమయం, ఓ విధంగా చెప్పాలంటే ఈ నెలంతా ముస్లింలకు శిక్షణ కాలం వంటిది. మహ్మద్ ప్రవక్త నిర్దేశానుసారం ముస్లింలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష పాటిస్తారు. ఉత్తమ మానవత్వాన్ని పెంచే ఈ ఉపవాసం ప్రేమ, దయ రూపాల్లో బహిర్గతమవుతుంది.ఇది ఇస్లాం జీవన విధానం కావాలని, నెల రోజుల పాటు చిత్తశుద్ధితో పాటు పరలోక ప్రతిఫల ఆపేక్షతో పచ్చినీరు తీసుకోకుండా మనోవాంఛలకు దూరంగా కఠిన ఉపవాస దీక్ష నిర్వహించిన తర్వాత వ్యక్తి మనసు శరీరం పూర్తిగా పరిశుద్ధమవుతాడు. రంజాన్ తర్వాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తే ప్రాపంచిక మాయలో పడిపోయే ప్రమాదం ఉండదన్నారు. తన పక్క వ్యక్తి ఆకలితో అలమటిస్తుండగా తాను మాత్రం సుఖ సంతోషాలతో గడపడం సరికాదని మహ్మద్ ప్రవక్త భోధించారు.

## ఉగాది పచ్చడి పంపిణీ చేసిన సింగరేణి జీఎం



ప్రజాపక్షం/యైటింక్లయిన్‌కాలనీ: శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని సింగరేణి రామగుండం రెండవ డివిజన్ యాజమాన్యం మంగళవారం ఉగాది పచ్చడి పంపిణీ చేసింది. డివిజన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ కార్యాలయం ఉద్యోగులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తూ.. ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో ఆర్జీ2 ఏరియా ఇప్పటివరకు 102% తో ఉత్పత్తి సాధించిందని, రాబోయే రోజుల్లో కూడా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని ఉద్యోగులను కోరారు. అనంతరం సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పంపించిన ఉగాది, రంజాన్ పండుగల సందేశాన్ని డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్ ఉద్యోగులకు చదివి వినిపించారు. ఇంకా ఈ కార్యక్రమములో ఏరియా సేఫ్టీ అధికారి బి.రవీందర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలు..

ప్రజాపక్షం/లోకేశ్వరంః మండలంలోని మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ఆలయాల్లో ఉగాది ఉత్సవాలు రైతన్నలు,వ్యాపారులు ,నాయకులు ఉగాది సంబరాలు జరుపుకున్నారు.అలాగే బాగాపూర్‌లోని రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో శ్రీక్రొధి నామ సంవత్సర ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు నరసింహస్వామి పంతులు మాట్లాడుతూ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించి ఉగాది పచ్చడిని పంపిణీ చేసి కొత్త పంచాంగం రైతులకు,వ్యాపారులకు తెలియజేసి పలు సూచనలు తెలియజేశారు.ఈ సంవత్సరం శ్రీక్రొధి నామ సంవత్సరం కావడంతో పాడి పంటలు,వ్యాపార అభివృద్ధి పనులు వృత్తి పనులు అభివృద్ధి చెందాలని ఆ భగవంతుడిని వేడుకోవడం జరిగిందని తెలియజేశారు.

## హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా...



ప్రజాపక్షం/హుజురాబాద్ః హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా, ప్రజలు ఆలోచించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి పార్లమెంట్‌లోని ఉమ్మడి ఘట్‌కేసర్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏళ్లలో ఈటెల రాజేందర్ తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ ఈటెల రాజేందర్‌కు ఎంతో అవకాశం ఇచ్చి తన సొంత మనిషిగా చూసుకున్నప్పటికి కేసిఆర్‌ను మోసం చేశాడని అన్నారు. ప్రస్తుతం మల్కాజిగిరి ప్రజలను మరోసారి మోసం చేయడానికే ఈటెల ఇక్కడికి వచ్చాడని అన్నారు. 20 సంవత్సరాలు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి మంత్రిగా ఉండి నియోజకవర్గానికి ఏం చేయలేదని అన్నారు. పది సంవత్సరాలు తెలంగాణా రాష్ట్రానికి కేసిఆర్, కేటిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మల్కాజిగిరి అభ్యర్థి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## ఏసిబి కేసులో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌కు జైలు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః రైతుల భూములకు విద్యుత్ సరఫరా ఎస్టిమేట్స్ స్క్రుటినీపై అధికారులకు పంపడానికి రూ.15వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన రేగుంటి స్వామి(34) అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌కు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కరీంనగర్ ఏసిబి కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలంలోని సిరిచెలిమ గ్రామానికి చెందిన గుండాల కనకయ్య తన తల్లి గుండాల ఎల్లమ్మ పేరున ఒక్క ఎకరం 30 గుంటల వ్యవసాయ భూమి ఉన్న విద్యుత్ సరఫరా లేదు. వ్యవసాయ భూములకు ప్రభుత్వం తాత్కాల్ పథకం ద్వారా రూ.6125 ప్రభుత్వానికి చెల్లిస్తే రైతు భూములకు విద్యుత్ సరఫరా చేస్తారని తెలిసి ఇచ్చోడ గ్రామంలోని ఏఏఈని కలువగా బ్యాంకులో డిడి కట్టాలని చెప్పారు. బ్యాంకులో డబ్బులు కట్టి ఇవ్వగా ఎస్టిమేట్ తయారు చేసి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రేగుంట స్వామిని కార్యాలయంలో కలువగా రూ.30 వేలు లంచం డిమాండ్ చేయగా అంత శక్తి మాకు లేదని రూ.15వేలకు ఒప్పందం చేసుకుని డబ్బులు ఇస్తుండగా ఏసిబి అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన అనంతరం రేగుంట స్వామిపై నేరం నిరూపణ కావడంతో నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.30వేల రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ ఏసిబి కోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## ఉగాది వేడుకల్లో తండ్రీకూతుళ్ళకు సన్మానం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డా.వేణుగోపాల్ ఇటీవల ప్రేమతో నాన్న అనే లఘు చిత్రానికి దర్శకత్వం వహించి నటించారు. ఉత్తమ చిత్రంగా,ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి విభాగాల్లో ప్రేమతో నాన్న డా.వేణుగోపాలకృష్ణ, సుహాసిని నంది పురస్కారాలు పొందారు. ఇద్దరూ తండ్రి కూతుళ్లు, వైద్య విద్యార్థులు కావడం విశేషం, ఉగాది ఉత్సవ సమితి నిర్మల్ సభ్యులు, సుహాసిని, వేణుగోపాలకృష్ణ ఇద్దరిని ఘనంగా సన్మానించారు. వేదికపై సుహాసిని వేద పఠనం, భరత నాట్యం అందరిని అలరించాయ్. మన్ననలు పొందాయి. సుహాసిని ని అభినందనలతో ముంచెత్తారు. ఉగాది ఉత్సవ సమిత అధ్యక్షలు డా.కృష్ణం రాజు, పొన్నం నారాయణ గౌడ్ తో పాటు శ్రీ రేణుక మాత స్వామి, నరసింహ మూర్తి, ప్రముఖ గాయకులు వరంగల్ శ్రీనివాస్, డా.రఘు, భూమారెడ్డి, శ్రీధర్, మమత, శిరీష్, కిరణ్ కృష్ణవేణి పాల్గొని డా.వేణుగోపాల కృష్ణ, సుహాసిని ని ఘనంగా సన్మానించి అభినందించారు.



## కవి సాయంత్రం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లేశం



ప్రజాపక్షం/యైటింక్లెయిన్ కాలనీ : స్థానికుడు సింగరేణి రామగుండం 3వ ఏరియా ఓసీ1 ప్రాజెక్టు కార్మికుడు మాచర్ల మల్లేశం జన జాగృతి కళాసమితి అనుబంధ సోషల్ మీడియా గ్రూపు కవి సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్ మల్లేశం కు నియామకపు పత్రాన్ని అందజేశారు. అతని నియామకం రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని,తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ. ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిస్తుందని సంస్థ అధ్యక్షులు తెలిపారు. కాగా మల్లేశం నియామకం పట్ల స్థానికులు, తోటి కార్మికులు హర్షం ప్రకటించారు.

## పదవి విరమణ హోం గార్డ్ లక్ష్మికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 28 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న గోశిక లక్ష్మీ ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేస్తు వెల్ఫ్ ఫర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా 10,000/రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ పాల్గొన్నారు.

## కళాశాల వార్షికోత్సవ వేడుకలు




ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి లో ని విజయ ఏసి గార్డెన్స్ లో శ్రీవాణి డిగ్రీ , పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ లయన్ రేకుల పల్లి విజయ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏం సాధించాలి అనుకుంటున్నారో వాటి కలలుకని ఆ కలను సాకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని అన్నారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ కళాశాల వార్షిక నివేదిక సమర్పించడం జరిగింది. ఈ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, పీజీ ఇంచార్జ్ శ్రీనివాస్ , సదానందం , బండి కుమార్ పలువురు పాల్గొన్నారు.

## కాళీమాతను దర్శించుకున్న డాక్టర్ శ్రీనివాస్



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ : కాగజ్ నగర్ మండలంలోని ఈస్‌గాం విలేజ్ నెంబర్ 3 బసంతినగర్ లో మంగళవారం రాత్రి నిర్వహించిన కాళీమాత పూజా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలను వీక్షించి బహుమతులు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రస్వీలు విశ్వాస్, సీనియర్ నాయకులు ఈశ్వర్, నిర్వాహకులు కాను మండల్, విశ్వనాథ్ మఖన్, గ్రామస్తులు పాల్గొన్నారు.